## క్లుప్తంగా

### ఇ- క్రాప్ నమోదు చేయించుకోండి

**యద్దనపూడి:** మండలంలోని ప్రతి రైతు తమ సాగు చేసే పంటల వివరాలను ఇ- క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి చల్లగుండ్ల ఆదినారాయణ సూచించారు. బుధవారం పూనూరు, గన్నవరం గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పంటల సాగు నమోదును పరిశీలించారు. రైతుభరోసా, సున్నావడ్డీ, పంటనష్ట పరిహారం, ఉచితపంట బీమా ప్రయోజనాలు పొందాలంటే సాగుచేసిన పంట నమోదు చేయించుకోవాలన్నారు.

### ఇంటింటికీ వైద్య పరీక్షలు

**యద్దనపూడి:** గ్రామాల్లో ఇంటి వద్దకే వచ్చి అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి నిహారిక సూచించారు. బుధవారం మున్నంగివారిపాలెంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, అనారోగ్యంగా ఉన్నవారిని పరీక్షించి మందులు అందజేశారు. గ్రామాల్లో మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో 24 గంటలు వైద్యసేవలు అందించేలా హెల్త్ క్లినిక్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. హెల్త్ అసిస్టెంట్ బోయపాటి కోటయ్య, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

### డేంజర్ తీగలు



బూదవాడలో కరెంటు స్తంభంపై పాకిన తీగలు

**జె. పంగులూరు:** మండల పరిధిలోని బూదవాడ గ్రామంలోని మీసేవ కేంద్రం వద్ద కరెంటు స్తంభంపై దొండ తీగలు పాకాయి. అక్కడ నుంచి కిందవైపు వరకు వేళ్లాడుతూ ప్రమాదకరంగా మారాయి. అధికారులు స్పందించి తీగలను తొలగించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

### పెన్ డౌన్ విజయవంతం

**పర్చూరు (చినగంజాం):** ప్రభుత్వ కార్డు ప్రైమ్ 2.0 పద్ధతికి నిరసనగా పర్చూరులో దస్తావేజు లేఖరులు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న పెన్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం తమ నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీలు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ పద్ధతి వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సంక్షేమ సంఘం సభ్యులు కాల్వ సత్యనారాయణ, ఆదిపూడి మోహనకృష్ణ, లసి శ్రీనివాసరావు, కారంపూడి సందీప్ తేజ, ఎర్రా శ్రీనివాసరావు, పరిటాల రాజేష్, ఉప్పు నాగేశ్వరరావు, రంగిశెట్టి రవికుమార్ పాల్గొన్నారు.

**ఇంకొల్లులో....**

ఇంకొల్లు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయంలోనికి రిజిస్ట్రేషన్‌కు వెళ్ళేవారిని అడ్డుకున్నారు. ఏ. శ్రీనివాసరావు, బండ్ల వెంకట సుబ్బారావు, షేక్ అబ్దుల్లా, పోలురి జగన్‌మోహనరావు, వంకాయలపాటి శ్రీనివాసరావు, బాచిన శ్రీనివాసరావు, చల్లా పూర్ణ చంద్రశేఖర్, యనమండ్ర కృష్ణమోహన్, రావి మధుసూదనరావు, డీటీపీ ఆపరేటర్‌లు కుర్రా అనంతలక్ష్మి, మద్దినేని నిర్మల, మండవ రాఘవ, జే పార్వతి, స్టాంపు వెండర్‌లు బాచిన శ్రీనివాసరావు, అమరా రామ్మోహనరావు, కావూరి రంగారావు పాల్గొన్నారు.

### పురపాలక సంఘ సమావేశం నేడు

**అద్దంకి రూరల్:** అద్దంకి పురపాలక సంఘ సాధారణ సమావేశం కౌన్సిల్ హాలులో గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ బుధవారం తెలిపారు. సమావేశానికి సభ్యులంతా హాజరుకావాలని కోరారు.

# ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి

**చీరాల:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా అవ్వా...అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం చీరాల రూరల్ మండలం బోయినవారిపాలెంలో సాగింది. వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెం-4 సచివాలయం పరిధిలోని బోయినవారిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గత మూడున్నర సంవత్సర కాలంలో అందిన సంక్షేమ పథకాలను వారి మాటల్లోనే తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా పనిచేయాలన్నారు. వార్డులోని ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన లబ్ధిదారులను కలిసి వారితో మాట్లాడారు. ప్రజలకు సమస్యలేమైనా ఉంటే వాటిని కూడా సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నవరత్నాల పథకాలను అర్హులందరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్లుగా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందామని ప్రజలు తెలిపారు. అనంతరం గ్రామంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా వీఓఏలు కరణం వెంకటేష్‌కు రాఖీలు కట్టారు. అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బోయిన కేశవులు, ఎర్రాకుల బాపిరాజు, కోటి రవి, బిట్రా శ్రీను, చప్పిడి వెంకటేశ్వర్లు, జంగిలి ఏసు, నక్కల యానాది, చప్పిడి రామచంద్ర యాదవ్, ఎర్రాకుల శ్రీను, బోయిన కృష్ణ, అంకాలరెడ్డి, ధనుంజయ, చావలి వాసు, పెరుగు ఏడుకొండలు, జగదీష్, శ్రీను, కృష్ణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న కరణం వెంకటేష్



కరణం వెంకటేష్‌కు రాఖీలు కడుతున్న వీఓఏలు

# అశ్వినిని ఆశీర్వదించిన బాలినేని



అశ్వినిని ఆశీర్వదిస్తున్న బాలినేని, బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు

**పర్చూరు (చినగంజాం):** పర్చూరు వైఎస్సార్ సీపీ మాజీ ఇన్‌చార్జ్ రావి రామనాథం బాబు మనుమరాలు, నాగులపాలేనికి చెందిన కొల్లా రామకుమార్, శ్రావణి కుమార్తె అశ్వినిని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఆశీర్వదించారు. బుధవారం స్థానిక రాజ్యలక్ష్మి కళ్యాణ మండపంలో జరిగిన నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో మాట్లాడారు. చిన్నారి అశ్వినికి అక్షింతలు వేసి దీవించారు. చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, చీరాల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్, ఎంఎల్‌సీ మర్రి రాజశేఖర్, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర మార్కెటింగ్ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చినగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు కొల్లా సుభాష్ బాబు, భవనం శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీపీలు కొల్లా వెంకట్రావు, కోట హరిప్రసాద్, చినగంజాం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానంద రెడ్డి, దగ్గుబాడు సర్పంచ్ గేరా రవీంద్రనాథ్ ఠాగూరు, ద్రోణాదుల సర్పంచ్ భాగ్యారావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి



గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఆమంచి

**మార్టూరు:** ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న పంచాయతీలు వారి మౌలిక వసతులను నెరవేర్చినప్పుడే వారికి న్యాయం చేసిన వారమవుతామని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మార్టూరులో బుధవారం విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా హైవే అధికారుల నిర్లక్ష్యంతో నాగరాజుపల్లి సెంటర్ నుంచి పెట్రోలు బంకు వరకు డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటం పట్ల ఆయన అసహనం వ్యక్తపరచారు. యుద్ధ ప్రాతిపదికన జేసీబీలను, పారిశుద్ధ్య సిబ్బందిని రప్పించి ఆ మార్గంలో రాకపోకలను కొంత సేపు తాత్కాలికంగా నిలిపి వేయించారు. మురుగునీటి కాలువలో పూడిక తీయించారు. పంచాయతీ రాజ్ అధికారులు, పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి సమస్యలపై సమీక్షించారు. మార్టూరుకు అవసరమైన కార్మికులను అదనంగా నియమించుకోవాలని ఈఓ తన్నీరు శ్రీనివాసరావుకు సూచించారు. ఇంజినీరింగ్ అధికారులతో తాగునీరు, డ్రైనేజీ సమస్యల పట్ల తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఆర్ జేడీ కాలనీ, బలరాం కాలనీ, బీసీ కాలనీ, తూర్పు బజార్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కూరగాయల మార్కెట్ మాజీ అధ్యక్షుడు ఎస్‌ఎంబీ బుడే కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఆమంచి స్థానిక నాయకులతో కలిసి బుడే నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. స్థానిక బీసీ కాలనీలో బీసీ నాయకుడు అరకా గంగయ్య ఆమంచిని ఘనంగా సత్కరించి సన్మానించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్, ఏఈ రవి, పంచాయతీ రాజ్ డీఈ విభూషణ్, ఏఈ శాస్త్రి, రాజానాయక్, బాబు నాయక్, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, అట్లూరి సుకుందరావు, రవిచంద్, గడ్డం మస్తాన్‌వలి, అరకా గంగయ్య, సులేమాన్, కొండ మస్తాన్ పాల్గొన్నారు.

### సామూహిక రాజ్యలక్ష్మి వ్రతం రేపు

**చినగంజాం:** శ్రావణ మాసం సందర్భంగా స్థానిక శ్రీ భూ సమేత భావన్నారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస సామూహిక రాజ్యలక్ష్మి వ్రతం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు జి. పిచ్చయ్య తెలిపారు. 19వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారికి విశేష పంచామృత స్నపన తిరుమంజన కార్యక్రమం, రాజ్యలక్ష్మి అమ్మవారికి వ్రతాలు సామూహికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

### నేడు గడప గడపకు మన ప్రభుత్వం

**మార్టూరు:** మండలంలోని జొన్నతాళిలో సాయంత్రం 5 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ పర్చూరు కేంద్ర కార్యాలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

### ఫిజియోథెరపీతో స్వస్థత




వైదనలో పరీక్షలు చేస్తున్న ఫిజియోథెరపిస్టు

**బల్లికురవ:** వైకల్యం కలిగిన 14 ఏళ్ల లోపు చిన్నారులతో నిత్య వ్యాయామం, ఫిజియోథెరపీ పరీక్షలతో స్వస్థత చేకూర్చవచ్చని ఫిజియోథెరపిస్టు ఇందిరా ప్రియదర్శిని అన్నారు. బుధవారం వైదనలోని భవిత కేంద్రంలో క్యాంపు నిర్వహించారు. 12 మంది చిన్నారులకు పరీక్షలు చేశారు. ప్రతి బుధవారం జరిగే క్యాంపులకు చిన్నారులను తీసుకురావాలని కోరారు. సాధారణ పిల్లతో సమానంగా పెంచుతూ పౌష్టికాహారం అందించాలని కోరారు. ఐఈఆర్టీ నాగబాబు కోరారు.

# అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

**జె.పంగులూరు:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచానికే ఆదర్శప్రాయుడని, ఆ మహనీయుని విగ్రహం ఆవిష్కరించటం చాలా సంతోషంగా ఉందని ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండల పరిధిలోని తూర్పు కొప్పెరపాడులో బుధవారం రాత్రి ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అబేడ్కర్ విగ్రహాన్ని కృష్ణచైత్య ఆవిష్కరించారు. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా, అంతా అభివృద్ధి చెందేలా అంబేడ్కర్ రాజ్యాంగం రాశారన్నారు. ఏపీ డిసాస్టర్ మెనేజ్‌మెంట్, ఫైర్ సర్వీస్ డీజీ పీవీ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొప్పెరపాడులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణచైతన్య

# అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి

**జె.పంగులూరు:** మండల పరిధిలోని నూజిళ్ళపల్లి గ్రామానికి చెందిన వీఆర్‌ఏ కొలకలూరి భుజంగ రావు (62) బుధవారం స్వగ్రామంలో మృతి చెందాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే వైద్యం చేయించుకుంటున్నాడు. పంగులూరు రెవెన్యూ అధికారులు భుజంగ రావు మృతదేహానికి నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు అందించారు. వీఆర్‌ఓలు బాపయ్య, పరుసురామిరెడ్డి, వీఆర్‌ఏలు భాగ్యలక్ష్మి, పున్నయ్య పాల్గొన్నారు.



మృతుని కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న రెవెన్యూ అధికారులు

# హిమోగ్లోబిన్ వివరాలు నమోదు చేయండి

**కారంచేడు:** ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో రక్తహీనతతో బాధపడే గర్భిణులు, బరువు తక్కువగా ఉండే చిన్న బిడ్డలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ కారంచేడు సెక్టారు సూపర్‌వైజర్ హిమబిందు సూచించారు. బుధవారం కారంచేడు యజ్ఞశాల ప్రాథమిక పాఠశాల ఆవరణలో మాట్లాడారు. ఇంకొల్లు ప్రాజెక్టు సీడీపీఓ తిరుమలశెట్టి ఝాన్సీ సూచనల మేరకు సెక్టార్ పరిధిలోని ప్రతి సెంటర్‌లో కార్యకర్తలు క్రమం తప్పకుండా గర్భిణుల హిమోగ్లోబిన్ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాల్సి ఉందన్నారు.



కారంచేడులో మాట్లాడుతున్న హిమబిందు

# ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి



రావినూతలలో శంకుస్థాపన చేస్తున్న బాచిన కృష్ణ చైతన్య

**మేదరమెట్ల:** ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం కొరిశపాడు మండలంలోని రావినూతలలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ. 50.85 లక్షల వ్యయంతో చేపట్టిన ఓవర్‌హెడ్ ట్యాంకు శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి, ఎంపీడీవో సురేష్‌బాబు, సర్పంచ్ విజయవీణ, మండల నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సహకార రంగ అభివృద్ధికి కృషి

**మార్టూరు:** సహకారంతో వ్యవసాయాన్ని అనుబంధ పరిచి.. రెండు రంగాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి (బన్ని) అన్నారు. సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టాక మొదటి సారిగా మార్టూరు కోఆపరేటివ్ బ్యాంక్‌లో బుధవారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న 64 సొసైటీలను మరింత అభివృద్ధి పరచి తద్వారా రైతులకు మెరుగైన రుణ సదుపాయం, ఇతర అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం త్రిమెన్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సొసైటీలను ఇటీవల ప్రభుత్వం సవరించిన కొత్త చట్టం ప్రకారం అదనంగా 7గురు సభ్యులను చేర్చుకొందన్నారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వ్యవసాయ, ఉద్యాన వన శాఖల నుంచి ఒక్కొక్కరు చొప్పున, సొసైటీలో సభ్యులుగా ఉన్న రైతులలో ముగ్గురిని ఎన్నుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రుణాల వసూలుపై ప్రత్యేక దృష్టి పెట్టి 100 శాతం వసూళ్ళు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు బన్ని తెలిపారు. చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డిని అధికారులు, సొసైటీ సభ్యులు ఘనంగా సత్కరించి, సన్మానించారు. సెంట్రల్ బ్యాంక్ సీఈఓ ప్రకాష్, ఏజీఎం సుభాని, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ రామారావు, బ్యాంక్ మేనేజర్‌లు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.



మార్టూరులో మాట్లాడుతున్న సెంట్రల్ బ్యాంక్ చైర్మన్

### నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**చీరాల:** మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి బుధవారం తెలిపారు. సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సంబంధిత విభాగాల అధికారులు హాజరు కావాలన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

మున్నంగి ధనలక్ష్మి W/o శ్రీనివాసరెడ్డి, 1-93, జాగర్లమూడి గ్రామం, యద్దనపూడి (మం) కు సంబంధించిన పొలము Original డాక్యుమెంట్స్ నెం. 411/1986 & 410/1986 జాగర్లమూడి నుండి పర్చూరుకు వచ్చుచుండగా పోయినవి. కనుక దొరికిన వారు పోలీస్‌స్టేషన్‌లో గాని క్రింది ఫోన్ నెంబరుకు గాని తెలియచేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

**90148 80944**

# బోధనోపకరణాలతో ప్రయోజనం



పర్చూరు: మాట్లాడుతున్న డీఈఓ పీవీజే రామారావు

**పర్చూరు (చినగంజాం):** ఉపాధ్యాయులు బోధనోపకరణాలు ఉపయోగించి బోధించాలని డీఈఓ పీవీజే రామారావు అన్నారు. బుధవారం పర్చూరు మండల పరిషత్ ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ సమావేశం స్థానిక వైఆర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.



కుంకలమర్రులో సమావేశంలో ఎంఈఓ, ఉపాధ్యాయులు



వైదన సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో 2

ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో పునాది బాగా ఉంటే విద్యార్థులు భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని, ప్రభుత్వం డిజిటల్ టెక్నాలజీ అందిస్తుందని దానిని ఉపయోగించి బోధన చేయాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు ఎంవీ సత్యనారాయణ, పి. వెంకటరామయ్య, హెచ్ఎం ఈ రాజశేఖర్ పర్యవేక్షించగా, రిసోర్స్ పర్సన్‌గా జి. లక్ష్మీనారాయణ వ్యవహరించారు.

**విద్యాసామర్థ్యాల పెంపు కోసం కృషి**

**బల్లికురవ:** ఉపాధ్యాయులు నూతన విద్యావిధానం ప్రకారం విద్యార్థుల సామర్థ్యాల పెంపు కోసం కృషి చేయాలని ఎంఈవో 2 కె. రమేష్‌బాబు కోరారు. బుధవారం కొణిదెన, వైదన ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు జరిగిన కాంప్లెక్స్ సమావేశాల్లో పలు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో తీర్చిదిద్దాలని కోరారు. కాంప్లెక్స్‌ల చైర్మన్‌లు కేవీ వెంకటేశ్వరరావు, మారుతి, సీఆర్పీలు మాట్లాడారు.

**సులభతర బోధనకే కాంప్లెక్స్ సమావేశాలు**

**కుంకలమర్రు (కారంచేడు):** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అర్థమయ్యేలా, సులభతర విద్యా బోధనకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతగానో దోహదపడతాయని ఎంఈఓ మొలబంటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కుంకలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కాంప్లెక్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ చైర్మన్ పద్మావతి, కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### స్వీట్స్ కార్ఖానాలో తనిఖీలు



స్వీట్స్ కార్ఖానాలో తనిఖీలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్

**చీరాల అర్బన్:** పట్టణంలోని రవి పార్శిల్ ఎదురుగా గల రవి స్వీట్స్ కార్ఖానాలో బుధవారం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంగళవారం సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు, అందిన ఫిర్యాదు మేరకు పర్యటించారు. స్వీట్స్ కార్ఖానాలో అపరిశుభ్రత ఎక్కువగా ఉందని, శుభ్రతా ప్రమాణాలు పాటించడం లేదని గుర్తించారు. అలానే పొట్టు పొయ్యిలో వేసే వేరుశనగ పిప్పి కూడా మురుగునీటి కాలువల్లోకి వేయడం వలన నీటి పారుదల కూడా నిలిచిపోయిందన్నారు. దీంతో ఆ ప్రాంత మంతా దుర్వాసన వెదజల్లుతోందన్నారు. కార్ఖానాలో స్వీట్లకు వాడే పలు రకాల రంగుల శాంపిల్స్‌ను సేకరించారు. అనుమతులు ఉన్నాయా అని నిర్వాహకులను ప్రశ్నించారు. కొద్ది రోజులు పాటు తయారీ నిలిపివేయాలన్నారు. ట్రేడ్ లైసెన్స్‌లు రద్దు చేసే విషయంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. నోటీసులు జారీ చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కు సూచించారు. అలానే పట్టణంలోని హోటళ్ళు, కార్ఖానాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.